జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 108 గురువారం 11 సెప్టెంబరు – 2025 పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం...





నల్గొండ, సెప్టెంబర్ 10,(సందేశం టైమ్స్) : కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన (బుధవారం) మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేస్తుందని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతా యని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ – 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## నేపాల్ సంక్షోభం..

# తెలంగాణ హెల్ప్‌లైన్ నెంబర్లు ఇవే..



ఇంటర్నెట్ డెస్క్, సెప్టెంబర్ 10,(సందేశం టైమ్స్) : నేపాల్ సంక్షోభం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం హెల్ప్‌లైన్ నెంబర్లను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు సహాయం చేయడం, వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం కోసం రేవంత్ సర్కార్ హెల్ప్‌లైన్ ప్రకటించింది.

ఇప్పటి వరకు లభించిన సమాచారం ప్రకారం, తెలంగాణ పౌరులెవరూ గాయపడినట్లు లేదా తప్పిపోయినట్లు సమాచారం లేదు. ప్రభుత్వం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం సమన్వయంతో తెలంగాణ ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. పౌరుల భద్రత, త్వరితగతిన స్వదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు చేపట్టింది.తెలంగాణ పౌరులు లేదా వారి కుటుంబ సభ్యులు సహాయం అవసరమైతే ఈ కింది అధికారులను సంప్రదించవచ్చు:

## బీజేపీ నేతలకు ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్



హైదరాబాద్, సెప్టెంబర్ 10,(సందేశం టైమ్స్) : బీజేపీ నేతలకు గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్ విసిరారు. తెలంగాణాలో ఇటీవల బీజేపీ కార్యవర్గం ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకు వస్తే.. తాను రాజకీయ సన్యాసం చేస్తానని ఆ పార్టీ నేతలకు ఎమ్మెలే రాజాసింగ్ సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లో గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు మంచి మనిషి అని.. కానీ ఆయన రబ్బర్ స్టాంప్ అంటూ పెదవి విరిచారు. బీజేపీలోని కొంత మంది వ్యక్తులు.. తనను లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీలో తప్పులు జరుగుతున్నాయని.. మరి ముఖ్యంగా కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు వివరించారు.

మిగతా 2లో...

## బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి భార్య..



సెప్టెంబర్ 10,(సందేశం టైమ్స్): జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం చెందడంతో ఖాళీ అయిన స్థానంలో ఉప ఎన్నిక నిర్వహించడం తప్పనిసరైంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలన్నీ తమ తమ అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియను వేగవంతం చేశాయి.బుధవారం తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య ప్రకటన చేశారు.

మిగతా 2లో...

## కేటీఆర్ వ్యాఖ్యలకు పొన్నం ప్రభాకర్ కౌంటర్



సెప్టెంబర్ 10,(సందేశం టైమ్స్) : కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్‌లో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడారు. ఇళ్లు కూలగొట్టడంపై కేటీఆర్ మాట్లాడటం విడ్డూరమని.. ఎన్నికల్లో బీరు, బిర్యానీ సంస్కృతిని తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు. గతంలో ఉప ఎన్నికల్లో డబ్బులు పంచింది బీఆర్ఎస్సేనని, గోపీనాథ్‌పై ప్రేమ ఉంటే మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తేనే కనిపిస్తారని విమర్శించారు.

## నీటి రిజర్వాయర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



2 లో

## వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు: కేటీఆర్



2 లో

# మేడారం జాతరపై రాజకీయం చేయొద్దు..



ములుగు జిల్లా: సెప్టెంబర్ 10,(సందేశం టైమ్స్) : మేడారం మహాజాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఏబీఎన్ ఛానల్‌తో మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు.మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు.

మిగతా 2లో...

# బీజేపీ నేతలకు ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్

ఇటీవల పార్టీ ఏర్పాటు చేసిన కమిటీలో 12 మంది వరకు సికింద్రాబాద్ పరిధిలోని వారికే పదవులు ఇచ్చారన్నారు. మరి జిల్లాలు, గ్రామీణ ప్రాంతంలోని కార్యకర్తల అవసరం మీకు లేదా? అంటూ బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ కమిటీని రామచందర్ రావు వేశారా? లేకుంటే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెబితే ఈ కమిటీ వేసారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఇక బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో తనకు మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. వాళ్లందరూ ఫోన్ చేసి.. గతంలో మీరు చెప్పిన మాటలు నిజమవుతున్నాయని అంటున్నారన్నారు. పార్టీని నాశనం చేస్తున్నారంటూ తెలంగాణలోని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ఇటీవల ఏర్పాటు చేసిన కమిటీపై సంతృప్తి ఉందా? అంటే లేదని ఎంపీలంతా చెబుతారన్నారు.దేశ రాజధాని ఢిల్లీ వెళ్లి.. దేశం గురించి తనకు మాట్లాడే అవకాశం తనకు వచ్చిందంటే.. అదంతా కార్యకర్తల వల్లనేనన్నారు. గతంలో మహిళ తనపై వ్యాఖ్యలు చేసిందని గుర్తు చేశారు. ఒకరిపై కామెంట్ చేసేటప్పుడు.. వాళ్ల గురించి తెలుసుకోవాలని సూచించారు. కమిటీలో నియమించిన అశోక్‌పై అవినీతి ఆరోపణలు ఉన్నాయంటూ.. అందుకు సంబంధించిన పలు అంశాలను ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. గతంలో రాంచందర్ రావు నివాసం వద్ద సైతం అశోక్ అవినీతిపై చర్చ జరిగిందని గుర్తు చేశారు.అయితే తాను గోషా మహల్ ప్రజల వల్లే మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. నాలుగో సారి సైతం ఎన్నికల బరిలో నిలిచిన.. ప్రజల తనను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తాను ఫైటరనని.. రోడ్డు మీద ఉండి కొట్లాడతానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలనుకునే వాళ్లలో తాను ఒకడినని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తుందంటే.. రాకుండా చేశారంటూ ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయ్యనని .. ఏం చేసుకుంటారో చేసుకోండంటూ బీజేపీ రాష్ట్ర నేతలను ఆయన సవాల్ విసిరారు. బీజేపీ కార్యకర్తల గొంతుగా తాను మాట్లాడుతానని.. రాజీనామా చేసిన రోజు కూడా ఇదే విషయం చెప్పానన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే.. తాను రాజీనామా ఇస్తానని స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లో కానీ.. గోషామహల్‌లో కానీ మళ్ళీ పోటీ చేద్దాం.. ఎవరు గెలుస్తారో చూద్దామంటూ సవాల్ విసిరారు.తన వెనుక ఎవ్వరు లేరని.. అప్పుడు ఇప్పుడు తాను ఒక్కడినేనన్నారు. యూపీ సీఎం యోగితోపాటు పలువురు తనకు ఫోన్ చేసి.. ఎందుకు రాజీనామా చేశావని అడిగారని.. మూడో సారి ఎమ్మెల్యేగా గెలిచినా.. తనకు గుర్తింపు లేదని అందుకే ఆ బాధతో రాజీనామా చేశానని వారికి వివరించినట్లు చెప్పారు. అసలైన పార్టీ కార్యకర్తలకు పదవులు రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యకర్తలకు తన విన్నపం ఒక్కటేనన్నారు. ఎవ్వరు బాధపడొద్దు.. అందరికీ టైమ్ వస్తుందన్నారు. సమయం వచ్చినప్పుడు కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి.. తన బాధనంతా వారికి చెబుతానన్నారు. గతంలోనే కాదు.. నేడు కూడా తనది బీజేపీనే అని స్పష్టం చేశారు. బీజేపీ కోసం ప్రాణం ఇచ్చే వాళ్ళను పక్కన పెడుతున్నారంటూ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు: కేటీఆర్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను కేటీఆర్ స్మరించుకున్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి భార్య..

దివంగత గోపీనాథ్ భార్య మాగంటి సునీతను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. సునీతకు పార్టీ తరపున పూర్తి స్థాయి మద్దతు లభిస్తుందని, గోపీనాథ్ స్థానంలో ఆమె ప్రజా సేవను కొనసాగిస్తారని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.ఇచ్చిన హామీల్లో ఒక్క దాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఈ కార్యక్రమంలో మాగంటి సునీతతో పాటు మాజీ మంత్రి గంగుల కమలాకర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ ప్రజలకు గోపీనాథ్ ఎంత దగ్గరయ్యారో అందరికీ తెలుసు. ఆయన ప్రజల కోసం చివరి వరకు శ్రమించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలంటే, సునీత గెలవడం అత్యవసరం. ఈ ఉప ఎన్నికలో మాగంటి సునీతకు ఘనవిజయం సాధింపజేయాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ ఉప ఎన్నికలో ఒక్కో ఓటుకు రూ.5 వేలు పంచితే తామే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారంటూ.కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్క దాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. అలానే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రా పెద్దల జోలికి వెళ్లదని.. అందుకే సీఎం సోదరుడు చెరువుని ఆక్రమించి ఇల్లు నిర్మించినా పట్టించుకోలేదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి.. వారి ఇళ్లు కూలగొడతుందని కేటీఆర్ విమర్శించారు.

# మేడారం జాతరపై రాజకీయం చేయెుద్దు..

ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు.అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# నీటి రిజర్వాయర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

తెలంగాణలో ఇటీవల నిర్మించిన హెచ్ఎండబ్ల్యూఎస్-ఎస్బి నీటి రిజర్వాయర్ను పఠాన్ చెరువు


ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. రూ 33.13కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టు వల్ల పటాన్ చెరువు పనసర ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చనున్నది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్సశ్యామ్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో తాను చురుకుగా పాల్గొంటానని, ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

పెద్దసంఖ్యలో హాజరైయ్యారు.

ఈ కార్యక్రమానికి పటాన్ చెరువు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ రావు, పట్టభద్రులు ఎమ్మెల్సీఅంజిరెడ్డిలు పాల్గొన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ ఉస్మాన్ నగర్ వద్ద ఈ రిజర్వాయర్ను ప్రారంభించారు. కార్యక్రమానికి తెల్లాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, గ్రామ ప్రజలు, కాలనీ వాసులు పెద్దసంఖ్యలో హాజరైయ్యారు.

# 40వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన నాయకులు

**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి 10సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వేల్లి లో ఐలమ్మ విగ్రహాలు జాతి ఐక్యతకు చిహ్నాలు చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి.**






సందేశం టైమ్స్: తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అందోల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సి హెచ్ బస్వరాజ్ అధ్వర్యంలో 10-9-2025 బుధవారం చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చిట్యాల ఐలమ్మ విగ్రహానికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ రజక రిజర్వేషన సమితి ఈసందర్భంగా మాజీ ఉపసర్పంచ్ బస్వరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహెూన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర రజక కులస్తులకు వందనాలు అభివందనాలు .నేడు ప్రతిఒక్కరు చైతన్యం చెంది మన హక్కులకై వివిధ రకాలుగా ఉద్యమాలు చేయడం వాటి సాధన దిశగా ముందుకు సాగడం మన ముందున్న లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షులు చాకలి మొగులయ్య, చాకలి రాజు, చాకలి వెంకయ్య, చాకలి కుమార్, నర్సిములు, రాజు, యాదయ్య, శ్రీశైలం, అనిల్ భాషయ్య

# 40వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన నాయకులు

## సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ గొర్రెకల్ గ్రామం లో ఐలమ్మ విగ్రహాలు జాతి ఐక్యతకు చిహ్నాలు చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లాప్రతినిధి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి సంగారెడ్డి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు చాకలి యాదగిరి అధ్వర్యంలో 10-9-2025 బుధవారం చిట్యాల చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చిట్యాల ఐలమ్మ విగ్రహానికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ రజక రిజర్వేషన సమితి ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహెూన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర రజక కులస్తులకు వందనాలు అభివందనాలు .నేడు ప్రతిఒక్కరు చైతన్యం చెంది మన హక్కులకై వివిధ రకాలుగా ఉద్యమాలు చేయడం వాటి సాధన దిశగా ముందుకు సాగడం మన ముందున్న లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమం లోజిల్లా ఉపాధ్యక్షులు అశోక్, విట్టల్, దాసు, శామయ్య, మల్లన్న పటేల్, నర్సింలు, నరేష్, మరియు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కి ఘన నివాళులర్పించిన



**తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లాల్ కుమార్**

సందేశం టైమ్స్:నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 10: నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ ఎమ్మార్పీఎస్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన తడ్కల్ క్లస్టర్ అధ్యక్షుడు లాల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ నుండి విముక్తి కై భూస్వాములు దొరలపై ఎర్రజెండా చేత బుని తిరగబడ్డ విప్లవ కణికం వీర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మలగా ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలుగా తెగువ ధైర్యం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తడ్కల్ క్లస్టర్ కోశాధికారి ఎర్రోళ్ల దేవిడ్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజి మాదిగ, ప్రధాన కార్యదర్శి చిలుక గంగారం మాదిగ, సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు సల్మాన్ మాదిగ, సాయిలు మాదిగ,రాజకుమార్ మాదిగ, ఘనపూర్ సాయిలు మాదిగ , చిలుక. రాములు మాదిగ, మోజేష్ మాదిగ, కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సర్వేపల్లి నుంచి చంద్రాపురం దాకా

అనుకున్నట్లుగానే ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో పెద్ద ఆశ్చర్యాలు ఏమీ లేవు. ఎన్డీఏ అభ్యర్థి చంద్రాపురం పొన్నుసామి రాధాకృష్ణన్‌కే మెజారిటీ ఓట్లు ఉన్నాయి కనుక ఆయన అవలీలగా ఉపరాష్ట్రపతిగా ఎంపికయ్యారు. ఇరుపక్షాల మధ్య బొటాబొటి ఓట్ల తేడా ఉంటే ఈ ఎన్నిక ఆసక్తికరంగా ఉండేది. కాని ఎన్డీఏ మిత్రపక్షాలన్నీ కలిసికట్టుగా ఉండడమే కాక, ఎన్డీఏ యేతర పార్టీలు కూడా కొన్ని మద్దతు ప్రకటించడం, కొన్ని పార్టీలు తటస్థంగా ఉంటామని ప్రకటించడంతో ఈ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయో ముందుగానే స్పష్టమైపోయింది. సీపీ రాధాకృష్ణన్‌కు రావాల్సిన ఓట్ల కంటే ఎక్కువ రాగా ప్రతిపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి పడాల్సిన ఓట్ల కంటే తక్కువ పడ్డాయి. ప్రతిపక్షాలకు చెందిన 315 మంది ఎంపీలూ ఓటు వేశారు అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాంరమేశ్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ప్రతిపక్షాల శిబిరం నుంచే క్రాస్ ఓటింగ్ జరిగిందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. ప్రజాస్వామ్యంలో ఇది అనూహ్యం కాదు. ఆశ్చర్యకరమయిన విషయం ఏమంటే ఇరుపక్షాలు వర్క్‌షాప్‌లు, మాక్ ఓటింగ్‌లు నిర్వహించినా 15 ఓట్లు చెల్లకుండా పోయాయి! ఉపరాష్ట్రపతి పదవి మన దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ హోదా. ఇది కూడా లాంఛనమైన పదవి అయినప్పటికీ జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా తర్వాత జరిగిన ఈ ఎన్నికకు ప్రాధాన్యత పెరిగింది. మోదీ ప్రభుత్వమే ఏరి కోరి తెచ్చుకున్న జగదీప్ ధన్‌ఖడ్ వారికే తలనొప్పిగా మారడంతో ఆయనను వదిలించుకున్నారన్న విషయం స్పష్టమే అయినప్పటికీ ఉపరాష్ట్రపతి పదవికి ఉన్న ప్రాధాన్యత తగ్గలేదు. అందుకు కారణం తొలి ఉపరాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ నుంచి ఎందరో ఆ పదవికి వన్నె తెచ్చారు. రాజ్యసభ చైర్మన్‌గా కూడా ఉపరాష్ట్రపతి పదవి చర్చలో ఉంటుంది కనుక ఆ పదవిలో ప్రాధాన్యతను విస్మరించలేనిది. వారి ప్రతి చర్యనూ ప్రజలు గమనించే అవకాశం ఉంటుంది. రెండుసార్లు లోక్‌సభకు ఎన్నికైన రాధాకృష్ణన్ సాధు స్వభావి, మృదుభాషి. ఉపరాష్ట్రపతి పదవికి ఉన్న ప్రాధాన్యతను కాపాడేందుకు ఆయన ప్రయత్నిస్తారనడంలో సందేహం లేదు. రాధాకృష్ణన్‌కు ఉన్న నేపథ్యం, సైద్ధాంతిక నిబద్ధత రీత్యా ఆయనను ధన్‌ఖడ్ మాదిరి వదిలించుకునే అగత్యం బీజేపీ అగ్రనేతలకు రాకపోవచ్చు. అంత సాహసం కూడా వారు చేసే అవకాశం లేదు.ఏదిఏమైనప్పటికీ గత నెల రోజులుగా ఉపరాష్ట్రపతి పదవిపై మీడియాలో విస్తృత చర్చ జరిగింది. సీపీ రాధాకృష్ణన్ ఎక్కడా పెద్దగా నోరు విప్పనప్పటికీ, ప్రతిపక్షాల శిబిరం తరఫున పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉధృతంగా ప్రచారం చేశారు. వివిధ రాష్ట్రాల్లో తిరిగి అక్కడి నేతల్ని, ప్రజాప్రతినిధులను కలుసుకున్నారు. రాజ్యాంగ విలువల్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యం ఆరోగ్యంగా ఉండేందుకు ఉపరాష్ట్రపతి పదవి అనేది ఎంత ముఖ్యమో అని ఆయన వివరించారు. ఈ పదవి పార్టీలకు అతీతమైనదని, ఎంపీలు స్వేచ్ఛగా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో అంతర్గత ప్రయోజనాలే కాని అంతరాత్మ ప్రబోధాలు ఎక్కడ పనిచేస్తాయి? ఉపరాష్ట్రపతి పదవీ ఎన్నిక ప్రతిపక్షాలు సంఘటితం అయ్యేందుకు దోహదం చేసింది. ఓట్ చోరీ, బిహార్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలు కలిసికట్టుగా ఉభయసభల్ని స్తంభింపచేశాయి. పహల్గామ్‌పై జరిగిన చర్చలో ప్రభుత్వాన్ని అనేక అంశాలపై నిలదీశాయి. అనుకున్న దానికంటే కొన్ని ఓట్లు తగ్గినప్పటికీ ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితం ప్రతిపక్షాల ఐక్యతపై పెద్దగా ప్రభావం చూపే అవకాశాలు లేవు. పై పెచ్చు ఎన్డీఏకూ, ఇండియా కూటమికీ మధ్య ఉన్న సైద్ధాంతిక వ్యత్యాసాల్ని స్పష్టంగా చెప్పేందుకు ఈ ఎన్నికలు అవకాశం కల్పించాయి. బాల్యం నుంచీ హిందూత్వ భావజాలంతో ఎదిగిన సీపీ రాధాకృష్ణన్‌కు పోటీగా సోషలిస్టు భావజాలం గల సుదర్శన్‌రెడ్డిని అన్ని పక్షాలు ఏకగ్రీవంగా తమ అభ్యర్థిని ఎంచుకోవడమే ఈ సైద్ధాంతిక వ్యత్యాసానికి నాంది పలికింది. రాజ్యాంగ నైతికత, అందరికీ సామాజిక న్యాయం, ప్రతి ఒక్కరికీ సమాన విలువ అన్న అంశాలపై సుదర్శన్‌రెడ్డి ప్రచారం చేశారు. ఒకరకంగా ప్రతిపక్షాలకు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి ఇదివరకు లేని ఒక సిద్ధాంతవేత్త రూపంలో సుదర్శన్‌రెడ్డి లభించారని చెప్పవచ్చు. ఇండియా కూటమి అభ్యర్థి ఓటమి చెందినప్పటికీ ఆయన ప్రచారం చేసిన అంశాల ప్రాధాన్యత మాత్రం తగ్గిపోయి అవకాశం లేదు.ప్రతిపక్షాలు ఎదుర్కొంటున్నది ఎన్డీఏనో, బీజేపీనో కాదు, దేశ రాజకీయాల్లో ఒక బలమైన శక్తిగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీని అని స్పష్టంగా చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ, ఆ మాటకొస్తే అధికారంలోకి రానప్పటి నుంచీ నరేంద్రమోదీ అనేక ప్రతికూలతలను ఎదుర్కొన్నారు. గుజరాత్ అల్లర్ల నుంచీ ఎన్నో ఆటుపోట్లు ఆయనకు ఎదురయ్యాయి. ప్రధానిగా పెద్దనోట్ల రద్దు, సాగు చట్టాల నుంచి ఇటీవల పహల్గామ్ సంఘటన, అమెరికాతో విభేదాల దాకా ఆయన ఎన్నో సమస్యలను, స్వీయ ప్రతిష్ఠ దెబ్బతినడాన్ని ఎదుర్కొన్నారు. కాని ఆసక్తికరమైనదేమిటంటే ఆయన గ్రాఫ్ ఎప్పుడు పడిపోతుందో, ఎప్పుడు పెరుగుతుందో చెప్పడం కష్టం. ఆయన జాబితాలో వైఫల్యాలెన్నో విజయాలూ అంతకు మించి ఉన్నాయి. అందువల్ల ప్రధానమంత్రి అనుకూల పక్షాలే కాదు, మోదీని మనస్ఫూర్తిగా సమర్థించని ఎన్నో పక్షాలు కూడా ప్రత్యక్షంగా ఆయనను వ్యతిరేకించడానికి భయపడతాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి గెలిచినప్పటికీ ఆయనకు సమస్యలు తొలగిపోతాయని కాని, కొత్త సమస్యలు రావని కానీ, ఆయన వాటిని ఎదుర్కోలేరని కానీ చెప్పడానికి వీల్లేదు.

# విద్యార్థులకు విద్యాకిట్ల పంపిణీ కార్యక్రమము

## ఎన్.శంకర్ మండల విద్యాధికారి







సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 10: సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం బుధవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దాపూర్ లో ప్రిన్స్ పైప్స్ మరియు మహిత ఎన్జీవో సంస్థ వారు విద్యార్థులకు విద్యాకిట్లను పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల,విద్యా అవసరాలకు మద్దతు ఇవ్వడం మరియు విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని, మహిత సంస్థ వారు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషం కలిగించిందని,విద్యార్థులు తమ విద్యా లక్ష్యాలను సాధించడానికి,వ్యక్తిగత పురోగతికి,విద్య కీలకం కానుంది,కాబట్టి విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించడం జరిగిందన్నారు, మహిత ఎన్జీవో సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ బాలచందర్ మాట్లాడుతూ విద్యార్థులకు మేము అందించే విద్యాకిట్లు సద్వినియోగం చేసుకొని 10వ తరగతిలో మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో బహుమతి కూడా అందించడం జరుగుతుంది అని తెలిపారు.సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశం మహిళలు చైతన్య పరచడానికి అనేక అవగాహన కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం కృష్ణయ్య, మహిత సంస్థ సభ్యులు సదానందంరెడ్డి, ప్రణీత,అనూష,రాజు సత్యప్రకాష్ ,టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలు పోరాటాలు చేయాలి



సందేశం టైమ్స్:నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 10: తెలంగాణ సాయుధ రైతంగా పోరాటానికి ఊపిరి పోసిన చాకలి ఐలమ్మ పోరాటం ఆదర్శం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో తన భూమిని దొరల నుండి కాపాడుకోవడం కోసం తాను పండించిన పంటను కాపాడుకోవడం కోసం చేసిన పోరాటంలో ముందు భాగం నిలిచారని దైర్యంగ దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి తన పంటను కాపాడుకుంటే దొరలు బలవంతంగా తన ఇంటిపై గుండాలతో దాడి చేసి ధ్యాన్నితీసుకుపోతే ప్రతిగటించిన సందర్భంగా దొరలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శన తీస్తే దొరల గుండాలు జరిపిన కాల్పులలో దొడ్డి కొమరయ్య చనిపోయారని నాడు చేసిన తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ చివరి వరకు ఎర్ర జెండా కోసం నిలబడ్డారని వీరనరి ఐలమ్మ జీవితం ఎంతో ఆదర్శం అని కొనియాడారు కావున ప్రజలు ప్రజా సమస్యలపై చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు చేసి తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకత్వం సంతోష్ కాన్సిరాం రఘు సంతోష్ గణపతి ఉన్నారు

# ఆదాయ పన్ను ఈ ఫైలింగ్ పై జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమం



సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 10: సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కామర్స్ విభాగము ఆధ్వర్యంలో ఆదాయ పన్ను చెల్లింపు కు సంబంధించి ఈ ఫైలింగ్ విధానంపై జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన కామర్స్ విభాగ అధ్యాపకురాలు డాక్టర్ కరుణ మాట్లాడుతూ పన్ను చెల్లింపుకై ఈ ఫైలింగ్ అనేది ప్రధానమైన అంశమని, ప్రతి ఒక్కరూ తమ ఆదాయాలకు సంబంధించి ప్రభుత్వం నిబంధనల ప్రకారము జూలై లోపు ఈ ఫైలింగ్ చేయవలసి ఉంటుందని, ఈ సంవత్సరము ఈ ఫైలింగ్ తేదీని సెప్టెంబర్ 15 కు పెంచడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రవీణా అధ్యక్షత వహించారు ఆమె మాట్లాడుతూ ఆర్థిక సాక్షరత ఆర్థిక క్రమశిక్షణ ప్రతి విద్యార్థి, అధ్యాపకులకు అవసరం అని విద్యార్థుల భవిష్యత్తు ఆర్థిక అంశాలలో కీలకంగా ఉన్నప్పుడే సక్రమంగా ఉంటుందని తెలిపినారు. వాణిజ్య విభాగాధిపతి జ్యోతి మాట్లాడుతూ ఇ-ఫైలింగ్ వంటి సమకాలీన అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు.వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్ డా. కరుణ, పాత పన్ను విధానం కొత్త పన్ను విధానం లో ఆదాయపు పన్ను రిటర్నుల ఇ-ఫైలింగ్ విధానాన్ని దశలవారీగా వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన సందేహాలను సవివరంగా నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ ,వాణిజ్య విభాగానికి చెందిన ఉమామహేశ్వరి, రత్నప్రభాకర్, వీరేందర్, రవీందర్, కోఆర్డినేటర్ డా. మల్లిక, ఇతర సీనియర్ అధ్యాపకులు, శ్యామ్, శావన్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో సంగారెడ్డి ఉమెన్స్ కళాశాల అధ్యాపకులు కూడా హాజరై ఈ వర్క్‌షాప్ విజయవంతం కావడానికి తోడ్పడ్డారు.

# చిల్డ్రన్స్ ఉచిత క్యాంపు...




సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ (సెప్టెంబర్ 09): సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణ పరిధిలోని భవాని మందిర్ దగ్గర ఉన్నటువంటి న్యూ బోధి స్కూల్ నందు వెల్నెస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్లు ఉచిత క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో వెల్నెస్ హాస్పిటల్ డాక్టర్స్ సందీప్, వంశి ప్రియ మరియు మార్కెటింగ్ జనరల్ మేనేజర్ గౌతమ్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ బాలు హాస్పటల్ స్టాప్ సుస్మిత, అవినాష్, రెహమాన్ మరియు న్యూ బోధి స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# నోయిడా బిట్స్‌లో ఏపీ విద్యార్థి కాల్చివేత



చిలకలూరిపేట,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా 'బిట్' క్యాంపస్‌లో ఎంబీఏ చదువుకుంటున్న తెలుగు విద్యార్థి దారుణ హత్యకు గుర య్యాడు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన దివ్వెల దీపక్(23) నోయిడా లోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(బిట్)లో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. హాస్టల్‌లో ఆగ్రాకు చెందిన దేవాన్ష్ చౌహాన్ అతనికి రూమ్ మేట్. వీరిద్దరూ మంచి స్నేహితులని తెలుస్తోంది. ఏమైందో ఏమో కానీ... బుధ వారం మధ్యాహ్నం వీరి మధ్య గొడవ మొదలైంది. రూంలో నుంచి కాల్పుల శబ్దం వినిపించడంతో సెక్యూరిటీ గార్డు హాస్టల్ వార్డెన్‌కు తెలియజేశారు. దీంతో సిబ్బంది బాల్కనీ గుండా పైకి ఎక్కి కిటికీ అద్దాలు పగులగొట్టి లోపలికి ప్రవేశిం చి తలుపు తీశారు. అప్పటికే దీపక్, దేవాన్ష్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. తలలోకి బుల్లెట్ దిగడంతో దీపక్ అక్కడికక్కడే మరణించాడు. దీపక్‌ను కాల్చిన అనంతరం దేవాన్ష్ తనను తాను కాల్చుకుని ఉండొచ్చని పోలీసు అధికారులు అనుమానిస్తున్నారు. దీపక్ చిలకలూరిపేట మునిసిపల్ మాజీ కౌన్సిలర్ దివ్వెల రత్తయ్య కుమారుడు. కాల్పుల ఘటన గురించి తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు నోయిడాకు బయలుదేరి వెళ్లారు.

# పొగాకు కిలో రూ.321



ఒంగోలు,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): దక్షిణాది పొగాకు మార్కెట్లో గరిష్ఠ ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. అదేసమయంలో నోబిడ్‌లు తగ్గించేందుకు కనిష్ఠ ధరలను కూడా బోర్డు అధికారులు తగ్గించి వేస్తున్నారు. అయినా సగటున నాల్గో వంతు బేళ్లు నోబిడ్ అవుతున్నాయి. అధికోత్పత్తి కొనుగోళ్లకు కూడా అనుమతి ఇవ్వడంతో దక్షిణాదిలోని 11 వేలం కేంద్రాలలో మంగళవారం వేలం సాగింది. మొత్తం 11 కేంద్రాలలో 8,963 బేళ్ల అమ్మకాలకు బోర్డు అధికారులు అనుమతించారు. అందులో 5,702ను మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేశారు. అలా తెచ్చిన బేళ్లలో 3,261 వివిధ రూపాలలో తిరస్కరణకు గురయ్యాయి. వాటిలో 2,387 నోబిడ్ అయ్యాయి. అంటే వేలానికి వచ్చిన వాటిలో నోబిడ్‌లు దాదాపు 26.50శాతం ఉన్నాయి. కనిష్ఠ ధరలను తగ్గించినా అంతస్థాయిలో నోబిడ్‌లు ఉండటంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. నోబిడ్ అయిన వాటిలో 95శాతానికి పైగా లోగ్రేడ్ బేళ్లు ఉన్నట్లు సమాచారం. వారంరోజులుగా క్రమంగా గరిష్ఠ ధరలు పెరుగుతున్నాయి. సోమవారం కిలో రూ.317 ఉండగా మంగళవారం మరో రూ.4 పెరిగి రూ.321కి చేరింది.

# కోవూరులో మద్యం స్కాం లింకులు!



కోవూరు,,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): రాష్ట్రాన్ని కుదిపేస్తున్న మద్యం కుంభకోణంపై విచారణ జరుపుతున్న సిట్(ప్రత్యేక దర్యాప్తు బృందం) అధికారులు నెల్లూరు జిల్లా కోవూరులో ఓ రియల్టర్‌ను రహస్యంగా విచారించారు. కోవూరు పట్టణానికి చెందిన రియల్టర్ దేగపూడి ప్రభాకరరెడ్డి మద్యం కేసులో నిందితుడైన ధనుంజయ రెడ్డికి సమీప బంధువు. వైసీపీ ప్రభుత్వంలో ధనుంజయ్‌రెడ్డి ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేసే సమయంలో కోవూరులో 80 అంకణాల స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇటీవల ధనుంజయరెడ్డి ఆస్తులపై సిట్ దృష్టి సారించడంతో కోవూరులో ఆయన స్థలం కొనుగోలు చేసిన విషయం వెలుగు చూసింది. దీంతో సిట్ అధికారులు కోవూరు వచ్చి ప్రభాకరరెడ్డిని విచారించారు. అంకణం ఎంతకు కొన్నారు? ఎవరి వద్ద కొనుగోలు చేశారు? అనే విషయాలను రాబట్టారు. మార్కెట్ ధర ప్రకారమే ప్లాటును కొన్నట్లు ప్రభాకరరెడ్డి తెలిపారు. మద్యం కుంభకోణం కేసులో మరో నిందితుడు కృష్ణమోహన్‌రెడ్డి కూడా కోవూ రు, విడవలూరు మండలాల్లో పొలాలు కొనుగోలు చేశారని సిట్‌కు సమాచారం అందింది. వాటిపైనా త్వరలో విచారించనున్నారు.

# ముగ్గురి యువకుల అరెస్ట్



రాజమహేంద్రవరం సిటీ, ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కానిస్టేబుల్, హోంగార్డులపై దాడికి పాల్పడిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసినట్టు సౌత్‌జోన్ డీఎస్పీ ఎస్.భవ్యకిషోర్ తెలిపారు. వివరాల ప్రకారం.. ఆది వారం అర్ధరాత్రి కోటిపల్లి బస్టాండ్ వెనుక సోనో విజన్ షోరూం దగ్గర రాజానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాతతుంగపాడుకు చెందిన పాత రౌడీషీటర్ కట్టుంగ హరీష్, రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలు అభ్యుదయ కాలనీకి చెందిన కర్రి దుర్గసూర్యప్రసన్నకుమార్, సంజీవయ్య కాలనీకి చెందిన ములపర్తి వినోద్ మద్యం మత్తులో గొడవపడుతున్నారు. ఆ సమయంలో నైట్ బీట్‌లో ఉన్న కానిస్టేబుల్ యు.నాగబాబు, హోం గార్డు కాశీ వారిని అదుపుచేయడానికి ప్రయత్నించగా వారిపైనే దాడి చేసి గా యపరిచారు. ఈ ఘటనకు సంబంధించి టుటౌన్ సీఐ టీఎన్‌వీఎస్ శ్యాం సుందర్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముగ్గురిని సోమవారం రాత్రి ఈస్ట్ రైల్వేస్టేషన్ రోడ్డులో అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. కేసు న మోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్టు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ టీఎన్‌వీఎస్ శ్యాంసుందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మా! కాలువలోకి దూకేస్తున్నాను..

కడియం, ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): అమ్మా! నేను కాలువలోకి దూకేస్తున్నానంటూ ఓ యువకుడు తన పుట్టినరోజునాడు.. తల్లికి ఫోనుచేసి కాలువలోకి దూకిన ఉదంతం వేమగిరిలో జరిగింది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన పెదవేగి శ్రీను కు టుంబం ప్రస్తుతం వేమగిరి జగన్ కాలనీలో నివానం ఉంటోంది. వీరి కుమారుడు జీవన్‌కుమార్(16) కడియంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. సాయంత్రం వేమగిరి కాలువ కాలిబాట వంతెన వద్దకు వె ళ్లాడు. తల్లి గౌరికి ఫోను చేసి నేను కాలువలోకి దూకేస్తున్నాను.. మీరు జాగ్రత్త! అంటూ కాలువలోకి దూకేశాడు. దీం తో జీవన్‌కుమార్ తల్లి స్పృహతప్పి పడిపోయింది. జీవన్ కాలువలో పడిపోయాడన్న విషయం తెలుసుకున్న స్థానికులు, స్నేహితు లు అక్కడికి చేరుకున్నారు. జీవన్‌కుమార్ ఆ చూకీ కోసం గాలిస్తున్నారు. కాగా తమకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని సీఐ తెలిపారు.

# వైద్యశాఖలో వివాదం




ఒంగోలు కలెక్టరేట్,,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో కోల్డ్‌వార్ ప్రారంభమైంది. హాజరు పట్టికలో సంతకం విషయమై నెలకొన్న వివాదం చినికిచినికి గాలివానలా మారింది. ఇరువురు ఉద్యోగుల మధ్య రగడ చోటుచేసుకుంది. ఒక ఉద్యోగి కార్యాలయానికి ఆలస్యంగా వచ్చారన్న కారణంతో మరో ఉద్యోగి సీఎల్ వేయడంతో వివాదం మొదలైంది. వివరాల్లోకి వెళితే.. ఒక ఉద్యోగికార్యాలయానికి వచ్చి పనిమీద బయటకు వెళ్లినట్లు తెలిసింది. అయితే ఆ ఉద్యోగి వచ్చాడని తెలిసి కూడా హాజరుపట్టికలో సంతకం చేయలేదనే కారణంతో మరో ఉద్యోగి సీఎల్ వేసినట్లు సమా చారం. ఈ విషయాన్ని గుర్తించిన సదరు ఉద్యోగి తాను కార్యాలయానికి వచ్చినా హాజరు పట్టికలో సీఎల్ ఎలా వేస్తారని ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో ఇరువురు ఉద్యోగుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చేసుకొంది. కార్యాలయం దద్దరిల్లే విధంగా అరుపులు, కేకలతో మోతపుట్టించారు. సాధారణంగా ఉద్యోగుల హాజరుపట్టిక డీఎంహెచ్‌వో చాంబర్‌లో ఉండేది. దాన్ని ఇప్పుడు ఒక ఉద్యోగికి ఇవ్వడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా వైద్యశాఖకు ముఖహాజరును అమలులో ఉంది. ప్రతి ఉద్యోగి కార్యాలయానికి వచ్చిన వెంటనే ముఖహాజరు వేస్తుంటారు. మరలా కార్యాలయంలో ఉండే హాజరుపట్టికలో సంతకాలు చేస్తుంటారు. కానీ ప్రస్తుతం కార్యాలయంలో ఆ ఉద్యోగి వద్ద హాజరుపట్టికను ఎందుకు ఉంచారన్నది కూడా తేలాల్సి ఉంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారి జోక్యం చేసుకొని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో ఆ శాఖ పరువు బజారునపడే అవకాశం ఉందని ఆ శాఖ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

# తాగిన మైకంలో తాచుపాముతో చెలగాటం

**పామును మెడలో వేసుకున్న వెంకటేశ్వరరావు**

**కాటేసినా పట్టించుకోకుండా మెడలో వేసుకుని హల్‌చల్**



ముమ్మిడివరం,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): తాగిన మైకంలో ఓ వ్యక్తి తాచుపాముతో చెలగాటమాడి ప్రాణాలమీదికి తెచ్చుకున్నాడు. ఈ సం?ఘటన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని పంచాయతీ పరిధిలోని పొట్టితిప్పలో మంగళవారం జరిగింది. పొట్టితిప్పకు చెందిన గొల్లపల్లి వెంకటేశ్వరరావు అలియాస్ కొండ తాగిన మైకంలో కోడిగుడ్ల కోసం కోళ్లకు ఉంచిన గంప దగ్గరికి వెళ్లి చేయి పెట్టగా గంప కింద ఉన్న తాచుపాము కాటేసింది. అప్పటికే పూర్తిగా మద్యం మత్తులో ఉన్న వెంకటేశ్వరరావు ఆ పామును పట్టుకుని నన్నే కరుస్తావా అంటూ మెడలో వేసుకుని హల్‌చల్ చేశాడు. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురై పామును వదిలేయమని వెంకటేశ్వరరావును హెచ్చరించినా లెక్క చేయకుండా పామును మీ పైకి వదులుతానని దానితో చెలగాటమాడిన క్రమంలో మరోసారి ఆ పాము వెంకటేశ్వరరావును కాటేసింది. స్థానికులు మూకుమ్మడిగా వెంకటేశ్వరరావు నుంచి పాము వేరు చేసి దాన్ని హతమార్చి చికిత్స కోసం వెంకటేశ్వరరావును ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అత్యవసర వైద్యసేవల నిమిత్తం వెంకటేశ్వరరావును అక్కడి నుంచి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఆరేళ్లుగా ఉచిత భోజన సౌకర్యం



విడవనకల్లు ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెలా తొమ్మిదవ తేదీన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కూడా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల కోసం మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులకు వెల్పుమడుగు గ్రామానికి చెందిన అంగడి చెన్నప్ప భోజన సౌకర్యం కల్పించారు. ఇలా ఈయన ఆరు సంవత్సరాలుగా భోజన సౌకర్యం కల్పిస్తున్నారు.

# సాగర్‌కు తగ్గిన ప్రవాహం



విజయపురిసౌత్ ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గింది. దీంతో సాగర్ ప్రాజెక్ట్ 2 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర వరకు మాత్రమే ఎత్తి 16012 క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి కాల్వ నుండి 9700 క్యూసెక్కులు, ఎడమ కాల్వ నుండి 9349, ప్రధాన విద్యుత్ కేంద్రం నుండి 33739, ఎస్ఎల్‌బిసి 2400, వరద కాల్వ 300, మొత్తం 71500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590.00 అడుగులు, నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 589.10 అడుగుల వద్ద ఉంది. ఇది 309.3558 టీఎంసీలకు సమానం.

# పారిశుధ్య కార్మికులపై కులం పేరుతో దూషణ, దాడి




పెదకాకాని ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): మండల కేంద్రమైన పెదకాకానిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను కులం పేరుతో ధూషించి మహిళలపై దాడిచేసిన దానబోయిన వంశీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ధర్నాకు సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు అధ్యక్షత వహించగా మద్దతుగా మాల్యాద్రి మాట్లాడారు. పాలకులు దగ్గరగా ఉండే రాజధాని ప్రాంతంలోనే పారిశుధ్య కార్మికులకు, దళితులకు రక్షణ లేకపోతే మిగతా ఎక్కడా రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. ఘటన జరిగి 24 గంటలవుతున్నా నిందితులపై ఇప్పటికీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని, తక్షణం ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఎ.అశోక్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఎన్.శివాజీ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి రాజా రమేష్ మాట్లాడుతూ ఇంట్లోని చెత్తను తీసుకెళ్లాలని వంశీ చెప్పగా దాన్ని బయట వేస్తే తీసుకెళ్తామని చెప్పిన కార్మికులను దూషించి, దాడికి పాల్పన వారికి తగిన శిక్ష పడే వరకూ ఉద్యమిస్తామని, జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఉద్ఘాటించారు. కొద్దిసేపటికి ధర్నా వద్దకు ఎస్ఐ మీర్జా రావడంతో ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. ఎఫ్ఐఆర్ నమోదు, నిందితులపై చర్యలకు హామీనివ్వడంతో ధర్నా ముగిసింది. తొలుత దాడిని నిరసిస్తూ తెల్లవారుజామున 5.30 గంటలకు స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా చేశారు. దాడిలో గాయపడిన విచ్చమ్మను పరామర్శించారు. కెవిపిఎస్ నాయకులు ఎన్.నీలాంబరం, బి.సాంబయ్య, యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, కె.ఆనంద్, కె.రామారావు, వి.ఆవాజ్, రాజకుమారి పాల్గొన్నారు.

# చీటీల పేరుతో మోసం చేశారని ఆందోళన




ఏలూరు సిటీ ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): ఏలూరులోని శాంతి నగర్ 13వ రోడ్డుకు చెందిన వేమూరి లక్ష్మీరవిచంద్ర చౌదరి దంప తులు చీటీల పేరుతో మోసం చేశారని వారి ఇంటి ఎదుట పలువురు ఆందోళన చేశారు. ఆందోళనకారులు తెలిపిన వివరాల ప్రకారంగత పదేళ్లుగా లిఖిత చిట్ ఫండ్స్ పేరుతో వేమూరి లక్ష్మీ రవిచంద్ర చౌదరి దంపతులు చిట్టీలు కట్టించు కుంటున్నారని, చిట్టి సొమ్ము కట్టడం పూర్తి అయిపోయినప్పటికీ వారికి సొమ్ము చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సొమ్ము కోసం సంప్రదించగా ఇల్లు అమ్మేసి ఊరి నుంచి వెళ్లిపోయారని తెలిసిందన్నారు. తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమన్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.ఐదు లక్షలు చీటీలు, రూ.పది లక్షల చీటీలు కట్టించుకున్నారని తెలిపారు.

# రేషన్ షాపు ప్రారంభించిన తహశీల్దార్



–పెరవలి :,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): సీతారాంపురం గ్రామంలో నెలకు రెండు రోజులు సరుకులు ఇచ్చే విధంగా నూతన రేషన్ దుకాణాన్నితాసిల్దార్ కే.నిరంజన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సూరిబాబు, సిఎస్టిటి సుధాకర్రెడ్డి, కూటమి నాయకులు అజ్జరం సొసైటీ అధ్యక్షులు దేవ పవన్ కుమార్, సురేష్ రాజు, పూడి శంకర్, పాతబత్తుల శ్రీను, పాలాటి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు గురుకులాల్లో నీట్, ఐఐటి అకాడమీలు



సత్తెనపల్లి రూరల్ ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): ఎస్సీ గురుకులాల్లోని విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లతో 'స్వాంతన' పథకాన్ని అమలు చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ డైరెక్టర్ పి.రాజ్యలక్ష్మి తెలిపారు. విద్యార్థులు అనారోగ్యంతో మరణిస్తే రూ.3 లక్షలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతుంటే రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు చెప్పారు. మండలంలోని రామకృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం, బాలుర గురుకుల విద్యాలయాలను ఆమె సందర్శించారు. వంటగదులు, మెస్, డైనింగ్ డార్మెటరీ గదులను పరిశీలించారు. ఆరో ప్లాంట్‌ను తనిఖీ చేశారు. పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదులను పరిశీలించి మెను గురించి వాకబు చేశారు. రికార్డులను తనిఖీ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవితక్కెళ్లపాడు, కర్నూలు జిల్లా చిన్న టేకూరు గురుకుల విద్యాలయాల్లో ఐఐటి, నీట్ అకాడమీ ఏర్పాటు చేసి విద్యార్థులకు కోచింగ్ ఇస్తున్నామని చెప్పారు. గతేడాది ఐఐటిలో 11 మంది, నీట్‌లో 55 మంది సీట్లు సాధించారని తెలిపారు. నీటిలో సీట్లు సాధించిన ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఏర్పాటు కోసం 15 ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండలో సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. 14 గురుకుల విద్యాలయాలను మోడల్ విద్యాలయాలుగా మారుస్తున్నట్లు తెలిపారు.

# పింఛను ఇప్పించండి



పుట్టపర్తి క్రైమ్ ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): తమ కుమారుడికి పింఛను ఇప్పించాలని పుట్టుకతోనే వికలాంగుడైన ఓ యువకుని తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు వారు పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. బుక్కపట్నం మండలం, మదిరే బైలు తండాకు చెందిన శంకర్ నాయక్, సరస్వతి బాయి మాట్లాడుతూ తమ బిడ్డ వేణు నాయక్‌కు ప్రస్తుతం 13 సంవత్సరాలని చెప్పారు. వేణునాయక్ పుట్టుకతోనే 100 శాతం వికలాత్వమున్న అధికారులు 70 శాతమే వికలాత్వం ఉందని చూపి 6వేల రూపాయలు మాత్రమే పింఛన్ అందిస్తున్నారన్నారు. అయితే తమకు మరో ఇద్దరు పిల్లలు ఉన్నారని వీరిని పోషించాలంటే ఇబ్బందిగా ఉందని అన్నారు. వేణు నాయక్ పోషణ కోసం 15వేల రూపాయల పింఛను వచ్చేలా చూడాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమస్యపై కలెక్టర్ విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

# గోల్డ్ క్లస్టర్‌కు భూములిచ్చే వారికి రిటర్నబుల్ ప్లాట్లు



అమరావతి,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): అమరావతి రాజధాని ప్రాంతం మంగళగిరిలో ఏర్పాటు చేయనున్న గోల్డ్ క్లస్టర్ కోసం చేపట్టనున్న భూ సమీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో సేకరించే 78.01 ఎకరాల్లో ఈ గోల్డ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం అవసరమయ్యే భూసమీకరణ కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఏపీ సీఆర్‌డీఏ చట్టంలోని సెక్షన్ 55, సబ్‌సెక్షన్ 3 కింద భూసమీకరణ చేపట్టనున్నారు. దీనికోసం భూములిచ్చిన వారికి తర్వాత అదే ప్రాంతంలో రిటర్నబుల్ ప్లాట్లు అందజేస్తారు. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ గోల్డ్ క్లస్టర్‌కు సంబంధించి ప్రత్యేక అభివృద్ధి పథకం కింద చేసిన ప్రతిపాదనలను సీఆర్‌డీఏ ఆమోదించింది. దీని ప్రకారం భూములిచ్చిన ఒరిజినల్ పట్టాదారులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక ఎకరాకుపైగా ఇచ్చినవారికి 550 చదరపు గజాలు, 0.50-0.99 ఎకరాలకు 380 చ.గజాలు, 0.25-0.49 ఎకరాలకు 380 చ.గజాలు, 0.24 ఎకరంలోపు భూమి ఇచ్చిన వారికి 180 చ.గజాలు రిటర్నబుల్ ప్లాట్‌లు అందజేస్తారు. అసైన్డ్ భూముల విషయంలో ఎకరా పైబడిన భూమిని కోల్పోయిన వారికి 450 చ.గజాలు, 0.50-0.99 ఎకరాలు ఇచ్చిన వారికి 330 చ.గజాలు, 0.25-0.49 ఎకరాలు ఇచ్చిన వారికి 230 గజాలు, 0.24 ఎకరాల కంటే తక్కువ ఇచ్చిన వారికి 150 చ.గజాలు రిటర్నబుల్ ప్లాట్‌లు అందజేస్తారు.

# గిరిజనల విద్యార్థుల కోసం పాఠశాలను నిర్మించాలి



వేపాడ (విజయనగరం),సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): కేజీ పూడి గ్రామ సచివాలయంలో గల బంగారయ్య పేట గిరిజన గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం ఎన్డిఏ కూటమి ప్రభుత్వమైన ప్రతిపాదనలతో సరిపెడుతున్నారు తప్ప నిధులు మంజూరు చేయడం లేదు. అయినప్పటికీ గత్యంతరం లేక బంగారయ్య పేట, సొంటి వాని పాలెం గ్రామ గిరిజనులు పిల్లలు కనీస సౌకర్యాలు కూడా లేనటువంటి ప్రమాదకరంగా ఉన్న పాఠశాలలోనే చదువులు కొనసాగిస్తున్నారు. ఈ ప్రభుత్వమైనా గిరిజన గ్రామాల పిల్లలు చదువులు కొనసాగించుటకు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గిరిజనుల పట్ల ఉన్న అభిమానాన్ని పనులు రూపాల్లో నిరూపించాలని గిరిజన గ్రామాల పేరెంట్స్ కోరుతున్నారు.

# బుడుగు కాదు పిడుగు

## సంవత్సరం 9 నెలలకే 70 మంది బంధువులను పేర్లతో గుర్తింపు

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



జగ్గయ్యపేట,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): నిండా రెండేళ్లు కూడా లేని ఈ బుడతడు అద్భుత మేధాశక్తితో అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాడు. 70మంది బంధువులను పేరుతో సహా గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించా డు. ఈ బాలమేధావి పేరు తీక్షణ్‌సా యి. ఎన్టీఆర్ జిల్లా వాసవీ సేవాసమితి యువజన విభాగం అధ్యక్షుడు కుంచపర్తి సాయిరాం, లక్ష్మీ భవానీల కుమారుడు. వయ స్సు ఒక సంవత్సరం 9 నెలలు. ఇతడు తల్లిదండ్రులు, తాతయ్య, అమ్మమ్మ, నానమ్మలనే కాదు, 70 మంది బంధువుల పేర్లు చెప్పి గుర్తిస్తున్నాడు. మధిరలో జరిగిన ఓ కార్యక్రమంలో తీక్షణ్‌సాయికి తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అవార్డు అందజేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తీక్షణ్‌సాయికి అభినందనలు తెలిపారు.

# ఈ నెల 12 నుంచి 17 వరకు ఛాప్ 2025

## శిల్పారామంలో చేనేత హస్త కళాఖండాల ప్రదర్శన

## రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి వల్లూరు క్రాంతి




హైదరాబాద్,,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): భారతీయ హస్తకళలు, హస్తకళాకారులను ప్రోత్సహించడానికి ఈ నెల 12 నుంచి 17 వరకూ శిల్పారామంలో జాతీయస్థాయి హస్తకళాఖండాల ప్రదర్శన (ఛాప్-2025) నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి తెలిపారు. ఇందులో భాగంగా హస్తకళాఖండాల ప్రదర్శన, వర్క్‌షాపలు ఏర్పాటు చేస్తున్నామని మీడియాకు చెప్పారు. పర్యాటక రంగ ప్రాధాన్యం పెంపుదల కోసం నిఫ్ట్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ) ఆధ్వర్యంలో నిర్వహించే 'ఛాప్-2025'కు అవసరమైన సహకారం అందిస్తున్నామన్నారు. నిఫ్ట్ డైరెక్టర్ డాక్టర్ మాలిని దివకళ మాట్లాడుతూ ఛాప్-2025లో దేశంలోని వివిధ ప్రాంతాల కళాకారుల హస్తకళాఖండాలు, సంప్రదాయ చేనేత ఉత్పత్తుల ప్రదర్శనలుంటాయన్నారు.

# సైబర్ మోసగాళ్ల వలకు చిక్కిన టెకీ



అలంపూరు చౌరస్తా, హైదరాబాద్ సిటీ,,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను సైబర్ నేరగాళ్లు మోసం చేసిన ఘటన తాజాగా వెలుగు చూసింది. గద్వాల జిల్లా ఉండవల్లి మండలం ఇటిక్యాలపాడుకు చెందిన వెంకటేశ్వరరెడ్డి.. వర్క్ ఫ్రం హోంలో భాగంగా సొంతూళ్లోనే ఉన్నాడు. రెండేళు ్లగా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతున్న బాధితుడు.. జూన్ 25న తన వాట్సాపకు వచ్చిన లింక్ ఓపెన్ చేస్తే వచ్చిన గ్రోఅనే యాప్‌లో పెట్టుబడులతో అధిక లాభాలొస్తాయని నమ్మి తొలుత రూ.50 వేలు జమ చేశాడు. రెండ్రోజుల్లోనే రూ.2 లక్షల లాభం వచ్చినట్లు మెసేజ్ రావడంతో పొలం తనఖా పెట్టి మరీ.. 9 విడతల్లో మొత్తం రూ.22.30 లక్షలు జమ చేశాడు. రూ.50 లక్షల లాభం చూపడంతో విత్‌డ్రా చేసుకుంటానంటే రూ.13 లక్షలు పన్ను చెల్లించాలన్న జవాబు రావడంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే, బజాజ్ ఫైనాన్స్‌లో రుణం ఇస్తామంటూ బురిడీ కొట్టించిన సైబర్ క్రిమినల్స్.. హైదరాబాద్ యూసఫ్‌గూడకు

# పిల్లల అక్రమ రవాణాకు వారే ఊతం

## చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలకువైద్యులు, ఆర్ఎంపీలు, ఆశా వర్కర్లతో లింకులు

## ఇతర రాష్ట్రాల నుంచి చిన్నారులను తీసుకొచ్చి ఇక్కడ పిల్లలు లేని దంపతులకు విక్రయాలు

## వరుస ఘటనలతో ఆందోళన



హైదరాబాద్ సిటీ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): పిల్లల అక్రమ రవాణా, విక్రయాల (చైల్డ్ ట్రాఫికింగ్) ముఠాల్లో రాష్ట్రంలోని కొందరు వైద్యులు, ఆర్ఎంపీలు, ఆశ వర్కర్లు కీలకంగా మారుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలిసి ఉండటం, విస్తృత పరిచయాలు, పిల్లలు లేని దంపతులు వారి వద్దకు వస్తుండటం వంటివి దీనికి ఊతమిస్తున్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన సృష్టి సంతాన సాఫల్య కేంద్రం మోసం కేసు సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. వైద్యురాలు నమ్రత సరోగసి పేరిట 80 మంది శిశువుల అక్రమ రవాణాకు పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. దీనితోడు ఇటీవల మరికొన్ని చోట్లా చిన్నారుల అక్రమ రవాణా, విక్రయం ఘటనలు బయటికి వచ్చాయి. ఇందులో చాలా వరకు క్లినిక్‌ల వైద్యులు, ఆర్ఎంపీలు, ఆశా వర్కర్లకు భాగస్వామ్యం ఉండటం ఆందోళన రేపుతోంది. కొద్దిరోజుల క్రితం రంగారెడ్డి జిల్లా మేడిపల్లిలో ఓ ఆర్ఎంపీ వైద్యుడు.. ఇతర ప్రాంతాల నుంచి చిన్నారులను కొనుగోలు చేసి, ఇక్కడ పిల్లలు లేని దంపతులకు విక్రయించినట్లు గుర్తించి, అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో క్లినిక్ నడుపుతున్న ఓ సిద్దిపేట నర్సు ఇటీవల చిన్నారుల అక్రమ రవాణా, విక్రయానికి పాల్పడుతూ పట్టుబడింది. హైదరాబాద్‌లోని చైతన్యపురికి చెందిన ఒక ఆశా వర్కర్.. చైల్డ్ మాఫియాతో కలసి పనిచేస్తోందని, పిల్లలు లేని దంపతులను గుర్తించి, విక్రయాలకు పాల్పడుతోందని తేల్చారు. అడ్డదారిలో డబ్బు సంపాదన కోసం ఇలాంటి అక్రమ దందాలకు తెరతీస్తున్నట్లు గుర్తించారు.

# నైజీరియా డ్రగ్స్ వయా యూరప్




హైదరాబాద్, ,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): నైజీరియా నుంచి పెద్ద ఎత్తున డ్రగ్స్ భారత్‌కు సరఫరా అవుతున్నాయి. అయితే స్మగ్లర్లు వాటిని నేరుగా భారత్‌కు పంపించకుండా.. సరికొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. నైజీరియా నుంచి తొలుత యూరప్‌కు పంపించి.. అక్కడి నుంచి ఫెడెక్స్, డీహెచ్ఎల్ వంటి కొరియర్ల ద్వారా భారత్‌లోని వివిధ ప్రాంతాలకు చేరవే స్తున్నారు. రాచకొండ ఈగల్ బృందాలు ఇటీవల అరెస్టు చేసిన నైజీరియా దేశస్తుడు కెన్నత్ మ్యాక్స్‌వెల్ డ్రగ్స్ లింకులపై జరిపిన దాడుల్లో ఈ విషయం వెల్లడైంది. ఈగల్ బృందాలు దేశవ్యాప్తంగా 24 చోట్ల దాడులు నిర్వహించి.. 20 మంది హవాలా ఆపరేటర్లను అరెస్టు చేశాయి. రూ.3 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నాయి. రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, గోవా, ఢిల్లీలోని ప్రాంతాల్లో ఈగల్ బృందాలు దాడి చేశాయి. యూరప్ నుంచి కొరియర్ కంపెనీల ద్వారా ముంబై, పుణె చేరిన 35 డ్రగ్స్ పార్సిళ్ల ఇన్వాయిసలను గుర్తించాయి. ముంబై, పుణె నుంచి స్థానిక కొరియర్ కంపెనీల ద్వారా డ్రగ్స్ గోవాకు చేరుతుండగా, అక్కడి నుంచి హైదరాబాద్‌కు మ్యాక్స్‌వెల్ ముఠా పంపినట్లు ఈగల్ బృందాల దర్యాప్తులో వెల్లడైంది. కాగా, డ్రగ్స్ సరఫరాదారులు వాటి అమ్మకాలతో వచ్చిన డబ్బును హవాలా మార్గంలో మళ్లించి, ఆ డబ్బుతో వస్తువులను కొనుగోలు చేసి నైజీరియాకు పంపుతున్నట్లు గుర్తించామని ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్య ఒక ప్రకటనలో తెలిపారు. 50 మంది హవాలా ఆపరేటర్లను గుర్తించి.. 20 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఇటీవల మ్యాక్స్‌వెల్‌ను అరెస్టు చేశాక.. అతనికి సంబంధించిన 150 నగదు లావాదేవీలను గుర్తించారు. కేవలం ఏడాది వ్యవధిలోనే మత్తుమందుల అమ్మకాల ద్వారా తనకు వచ్చే 20% కమిషన్ కింద మ్యాక్స్‌వెల్ రూ.68 లక్షలు సంపాదించినట్లు కనుగొన్నారు.



# ఆర్టీసీ యాత్రాదానం...

,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 'యాత్రాదానం' పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు అనాథలు, నిరాశ్ర యులైన వృద్ధులు, నిరుపేదలను తీసుకెళ్లడమే 'యాత్రాదానం' ముఖ్య ఉద్దేశమని సంస్థ పేర్కొంది. హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఈ కార్యక్రమ పోస్టర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యక్తులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ యాత్రాదానం కార్యక్ర మానికి విరాళాలు అందించాలని ఈ సందర్భంగా ఎండీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. తమ ప్రత్యేకమైన, సంతోషకరమైన రోజుల్లో కొంత మొత్తాన్ని సంస్థకు విరాళం ఇవ్వడం ద్వారా ఇతరులకు ఆనందం కలిగించాలని పిలుపునిచ్చారు. సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో ముందుకొచ్చిన ఆర్టీసీ యాజమాన్యాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే స్తోమత లేనివారికి యాత్రాదానం ఒక వరమన్నారు. కాగా, యాత్రాదానం నిధికి మంత్రి పొన్నం ప్రభాకర్, సజ్జనార్ చెరో లక్ష విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేసేందుకు ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని, మరింత సమాచారం కోసం ఆర్టీసీ హెల్ప్ లైన్ నంబర్లు 040-69440000, 040- 23450033ను సంప్రదించాలని ఆర్టీసీ ప్రకటించింది.

# ఆలయంలో.. బూజుపట్టిన ప్రసాదం



హైదరాబాద్:,సెప్టెంబర్ 10 (సందేశం టైమ్స్): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయం(లో భక్తులకు అందించే ప్రసాదంలో బూజు ప్రత్యక్షం కావడం కలకలం సృష్టించింది. హస్తినాపురం డివిజన్‌కు చెందిన ఓ భక్తుడు స్వామి వారిని దర్శించుకున్నాడు. అనంతరం స్వామి వారి పులిహోర ప్రసాదాన్ని కొనుగోలు చేశాడు.ఇంటికి వెళ్లి ప్రసాదం తినడానికి విప్ప చూడగా పులిహోర బూజు పట్టి ఉ ంది. దీంతో ఖంగుతిన్న ఆయన బూజు పట్టిన పులిహోరను ఫొటో తీసి ఆలయ ధర్మకర్తలకు పంపించారు. అనంతరం వారిని భక్తుడు ప్రశ్నించగా ఆలయ సిబ్బంది పొంతనలేని సమాధానాలు చెప్పారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదం అందించాల్సిన బాధ్యత ఆలయ ఈఓ, సిబ్బందిపై ఉందని ధర్మకర్తలు పేర్కొన్నారు. %సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మకర్తలు దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై ఆలయ ఈఓ లావణ్యను వివరణ కోరగా తాను ప్రత్యేక సెలవులో ఉన్నట్లు పేర్కొన్నారు. పులిహోర బూజుపట్టి ఉన్న ఫొటోను కొందరు తనకు వాట్సాప్‌లో పంపించారని, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నట్లు ఆమె తెలిపారు.




# క్రీడావార్తలు




## ఆల్‌రౌండర్లే బలంగా ఇప్పుడు ఆసియా కప్‌పై కన్నేసింది.

దుబాయ్: టీ20 వరల్డ్‌కప్ చాంపియన్ టీమిండియా.. ఇప్పుడు ఆసియా కప్‌పై కన్నేసింది. బుధవారం యూఏఈ జట్టుతో జరిగే తమ తొలి మ్యాచ్ ద్వారా టైటిల్ వేటను ఆరంభించబోతోంది. ఇప్పటికే 8సార్లు విజేతగా నిలిచిన భారత్ ఈసారి కూడా ఫేవరెట్‌గానే పోటీపడుతోంది. అలాగే ఆదివారం పాకిస్థాన్‌తో జరుగబోయే సమరానికి యూఏఈతో మ్యాచ్‌ను రిహార్సల్‌గా భావిస్తోంది. అయితే, భారత తుది జట్టు కూర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది. ప్రధాన కోచ్‌గా గంభీర్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి జట్టులో ఆల్‌రౌండర్ల ప్రాధాన్యత ఎక్కువగా కనిపిస్తోంది. పేస్, స్పిన్ ఆల్‌రౌండర్లను బరిలోకి దించేందుకు అతను ఇష్టపడుతున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీసలోనూ ఇదే సూత్రాన్ని అనుసరించి సుందర్‌కు అవకాశమిచ్చాడు. ఎనిమిదో నెంబర్ వరకు బ్యాటింగ్‌లో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని గంభీర్ భావిస్తుంటాడు. ఇప్పుడు ఆల్‌రౌండర్ విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లకు జతగా శివమ్ దూబేను కూడా ఆడించే ఆలోచనలో ఉన్నాడు. దూబే స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొని వేగంగా పరుగులు సాధించగలడు. అప్పుడు కుల్దీప్ యాదవ్ బెంచ్‌కే పరిమితం కాక తప్పదు. స్పిన్‌లో వరుణ్ చక్రవర్తి, అక్షర్‌కు తోడు అభిషేక్‌తో ఓవర్లు వేయించే అవకాశం ఉంది. ఇక కీపర్‌గా సంజూ శాంసన్‌ను పక్కనబెట్టి జితేశ్ శర్మను ఆడించడం ఖాయమే. నెట్ సెషన్స్‌లోనూ జితేశ్ ఎక్కువగా ప్రాక్టీస్ చేయడం దీనికి ఊతమిస్తోంది. గిల్ జట్టులో చేరడంతో ఓపెనర్‌గా శాంసన్ స్థానం గల్లంతైంది. అతడిని




మూడో నెంబర్‌లో ఆడించాలని చూసినా అక్కడ తిలక్ వర్మ నిలకడగా రాణిస్తున్నాడు. జితేశ్‌ను ఏడు, అక్షర్‌ను ఎనిమిదో స్థానంలో బరిలోకి దించవచ్చు. మిడిలార్డర్‌లో తిలక్, కెప్టెన్ సూర్య, హార్దిక్ కీలకం కానున్నారు. బౌలింగ్‌లో బుమ్రా, అర్ష్‌దీప్ ప్రధాన పేసర్లుగా ఉంటారు.%యూఏఈ పోటీ ఇచ్చేనా..? యూఏఈ జట్టుకిది భారీ మ్యాచ్‌గానే చెప్పవచ్చు. స్టార్ బౌలర్ బుమ్రాను ఎదుర్కోవడమే కాకుండా.. గిల్, సూర్యలాంటి బ్యాటర్లకు బౌలింగ్ చేయడం అసోసియేట్ సభ్యదేశానికి అరుదుగా లభించే అవకాశం. కెప్టెన్ మహ్మద్ వసీమ్, రాహుల్ చోప్రా, సిమ్రన్‌జీత్ సింగ్‌లపై జట్టు ఎక్కువగా ఆధారపడింది. ఏదేమైనా భారత్‌కు గట్టి పోటీనిచ్చేందుకు ప్రయత్నిస్తామని కోచ్ లాల్‌చంద్ రాజ్‌పుత్ అన్నాడు.భారత్: గిల్, అభిషేక్, తిలక్, సూర్యకుమార్ (కెప్టెన్), జితేశ్, హార్దిక్, శివమ్ దూబే, అక్షర్, బుమ్రా, అర్ష్‌దీప్, వరుణ్.యూఏఈ: వసీమ్ (కెప్టెన్), షరాఫు, రాహుల్, ఆసిఫ్, ఫరూఖ్, హర్షిత్, సిమ్రన్‌జీత్, జవదుల్లా, హైదర్, సిద్దిఖీ, రోహిద్.పిచ్‌జి గత మార్చిలో భారత్ ఇక్కడ చాంపియన్స్ ట్రోఫీ ఆడిన సమయంలో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. కానీ ప్రస్తుతం దుబాయ్ ట్రాక్ పచ్చికతో కనిపిస్తోంది. దీంతో పేసర్లకు అనుకూలించే అవకాశం ఉంది.

## పతకానికి బౌట్ దూరంలో



లివర్‌పూల్: ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్.. ముచ్చటగా మూడోసారి మెగా టోర్నీలో పతకం సాధించేందుకు అడుగు దూరంలో నిలిచింది. ఈ తెలుగమ్మాయి ప్రపంచ చాంపియన్‌షిప్ 51 కిలోల విభాగంలో క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. తద్వారా పతకానికి కేవలం ఒక్క బౌట్ దూరంలో నిలిచింది. సెమీస్ చేరితే, కనీసం కాంస్య పతకం ఖాయం అవుతుంది. అయితే, ప్రత్యర్థి నుంచి కఠిన సవాల్‌ను ఎదుర్కొని ప్రీక్వార్టర్స్‌ను అధిగమించింది. మంగళవారం పోరులో అంతగా అనుభవం లేని జపాన్ బాక్సర్, 21 ఏళ్ల యున నిషినకపై నిఖత్ 5-0తో పోరాడి గెలిచింది. ఇక, రెండుసార్లు ఒలింపిక్ రజత పతక విజేత బ్యూస్ నాజ్ కకిరోగ్లు (టర్కీ) రూపంలో నిఖత్‌కు క్వార్టర్స్‌లో ముప్పు పొంచి ఉంది. పురుషుల విభాగంలో సుమీత్ (75 కిలోలు), సచిన్ సివాచ్ (60 కి), నరేందర్ బ్రేవాల్ (90ం కి) ప్రీక్వార్టర్స్‌లోనే వెనుదిరిగారు. సుమీత్ 0-5తో కివాన్ (బల్గేరియా) చేతిలో, సచిన్ 1-4తో బిబార్స్ (కజకిస్థాన్) చేతిలో, నరేందర్ 1-4తో డిగో లెంజీ (ఇటలీ) చేతిలో ఓడారు.

## శ్రీకాంత్ అవుట్




హాంకాంగ్: ప్రపంచ మాజీ నెంబర్‌వన్ షట్లర్ కిడాంబి శ్రీకాంత్‌కు హాంకాంగ్ ఓపెన్‌లో చుక్కెదురైంది. మెయిన్ డ్రా కూడా చేరకుండా క్వాలిఫయర్స్‌లోనే కంగుతిన్నాడు. క్వాలిఫయర్స్ ఆరంభ రౌండ్లో భారత్‌కే చెందిన తరుణ్ మన్నెపల్లి 28-26, 21-13తో కిడాంబికి షాకిచ్చి సంచలనం సృష్టించాడు. అయితే, ఆ తర్వాత జరిగిన ఫైనల్ రౌండ్లో తరుణ్ 23-21, 13-21, 18-21తో జస్టిన్ హాన్ (మలేసియా) చేతిలో ఓడాడు. పురుషుల డబుల్స్ మెయిన్ డ్రా తొలి రౌండ్లో స్టార్ జోడీ సాత్విక్/చిరాగ్ శెట్టి 21-13, 18-21, 21-10తో తైవాన్ ద్వయం సియాంగ్/వాంగ్ లిన్‌పై గెలిచింది. సింగిల్స్‌లో కిరణ్ జార్జ్ మెయిన్ డ్రాకు చేరాడు.

## బోణీ అదిరింది హాంకాంగ్‌పై అఫ్ఘానిస్థాన్ ఘనవిజయం



అబుధాబి: ఆసియాకప్ ఆరంభ మ్యాచ్‌లో ఆఫ్ఘానిస్థాన్ అదరగొట్టింది. మంగళవారం హాంకాంగ్‌తో జరిగిన గ్రూప్ 'బి' మ్యాచ్‌లో ఆల్‌రౌండ్‌షోతో రాణించిన రషీద్ సేన 94 రన్స్ తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన అఫ్ఘాన్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులు చేసింది. పవర్‌ప్లేలోనే రెండు వికెట్లు కోల్పోయినా ఓపెనర్ సెదిఖుల్లా అటల్ (73 నాటౌట్), అజ్మతుల్లా (53) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. ఈ ఇద్దరి ధాటికి ఆఖరి ఐదు ఓవర్లలో 78 పరుగులు నమోదయ్యాయి. నబీ (33) ఫర్వాలేదనిపించాడు. అటు హాంకాంగ్ ఏకంగా ఐదు క్యాచ్‌లు వదిలేసి ఆసియాకప్ చరిత్రలో చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఆ తర్వాత భారీ ఛేదనలో హాంకాంగ్ ఏ దశలోనూ లక్ష్యం వైపు సాగలేదు. చివరకు 20 ఓవర్లలో 9 వికెట్లకు 94 పరుగులు చేసి ఓడింది. బాబర్ హయత్ (39), యసీమ్ (16) మాత్రమే రెండంకెల స్కోర్లు సాధించారు. గుల్బదిన్ నయీబ్, ఫరూఖిలకు రెండేసి వికెట్లు దక్కాయి.

## అర్జున్‌కు డ్రా హారికకు గెలుపు



సమర్‌ఖండ్ (ఉజ్బెకిస్థాన్): ఫిడే గ్రాండ్ స్విస్ చెస్ టోర్నీలో అర్జున్ ఇరిగేసి ఆరో రౌండ్‌ను డ్రా చేసుకోగా.. గుకేష్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. మంగళవారం జరిగిన ఆరో రౌండ్‌లో ఫర్హామ్ మక్సూద్ (ఇరాన్)తో అర్జున్ పాయింట్ పంచుకోగా..నికోలస్ థియోడొరో (గ్రీస్) చేతిలో గుకేష్ ఓడాడు. ప్రజ్ఞానంద, దివ్య, హరికృష్ణ గేమ్‌లు డ్రాగా ముగిశాయి. మహిళల విభాగంలో గుల్‌రుక్‌బెగిమ్ (ఉజ్బెకిస్థాన్)పై హారిక, లీనా (అల్జీరియా)పై వంతిక గెలవగా.. వైశాలి గేమ్ డ్రా చేసుకొంది.

## భారత్ పాక్ కెప్టెన్లు దూరం దూరం

దుబాయ్: ఆసియాక్‌పలో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో దూకుడును తగ్గించుకోమని సహచరులకు ఎటువంటి సూచనలు చేయలేదని భారత జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చెప్పాడు. మంగళవారం కెప్టెన్ల సంయుక్త మీడియా సమావేశంలో ట్రోఫీ ఆవిష్కరణ అనంతరం విలేకరులు అడిన ప్రశ్నలకు వారు సమాధానమిచ్చారు. ఇందులో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అగా, సూర్యకుమార్‌పైనే అందరి దృష్టి నెలకొంది. వీరిద్దరి మధ్యలో అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ కూర్చున్నాడు. కాగా, పాక్‌తో మ్యాచ్‌లో దూకుడుగా ఆడే విషయమై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సూర్య సూటిగా బదులివ్వలేదు. ఫీల్డ్‌లో దూకుడు ఎప్పుడూ ఉంటుంది. గెలవాలంటే అది తప్పని సరి' అని సూర్య సమాధానమిచ్చాడు. సల్మాన్ కూడా అదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ప్రత్యేకంగా ఆటగాళ్లకు




ఎలాంటి సూచనలు చేయలేదని చెప్పాడు. కాగా, ప్రెస్‌మీట్ ముగిసిన తర్వాత ఆయా జట్ల సారథులు ఒకరితో ఒకరు కరచాలనం చేసుకొంటుంటే.. పాక్ కెప్టెన్ సల్మాన్ మాత్రం స్టేజ్ దిగి వెళ్లిపోయాడు. అయితే, కింద నిల్చున్న సల్మాన్ మెట్లు దిగుతున్న సూర్యకు షేక్ హ్యాండ్ ఇవ్వగా.. సూర్య కూడా లాంఛనం అన్నట్టుగా చేయిచ్చాడు. హగ్ మాత్రం చేసుకోలేదు.

## క్వార్టర్స్‌లో జ్యోతికి నిరాశ




గ్వాంగ్జు (కొరియా): ఆర్చరీ ప్రపంచ చాంపియన్‌షిపలో తెలుగు ఆర్చర్ జ్యోతి సురేఖకు నిరాశ ఎదురైంది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగం క్వార్టర్స్‌లో భారత్‌కే చెందిన పర్ణీత్ కౌర్ 149-147తో సురేఖను ఓడించింది. కాగా, సెమీసలో 142-143తో సోఫియా పైజ్ (ఎల్ సాల్వడార్) చేతిలో పరాజయం పాలైన పర్ణీత్ కౌర్.. కాంస్యం పోరులోనూ విఫలమైంది. కౌర్ 144-145తో అలెగ్జాండ్రా ఉస్కియానో (కొలంబియా) చేతిలో ఓటమి పాలైంది. మహిళల రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో వెటరన్ దీపిక కుమారి, గథా కడాకే, అంకిత భక్త్‌లతో కూడిన భారత జట్టు సెమీసలో 2-6తో జపాన్ చేతిలో ఓడింది. కాంస్యం కోసం కొరియాతో తలపడనుంది.

# బిజినెస్



## మూడో రోజూ లాభాలే.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




భారత్‌తో ట్రేడ్ డీల్ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడం మదుపర్లలో విశ్వాసం నింపింది. అలాగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించవచ్చనే అంచనాలు కూడా పాజిటివ్ సెంటిమెంట్‌ను పెంచాయి. ఈ నెల 12వ తేదీన విడుదల కాబోతున్న ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా అంచనాలకు అనుగుణంగానే ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. ఇన్ని సానుకూలాంశాల నడుమ సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో కొనసాగుతున్నాయి మంగళవారం ముగింపు (81, 101)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఒక దశలో దాదాపు 540 పాయింట్లు లాభపడి 81,600 వేల మార్క్‌ను కూడా క్రాస్ చేసింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 515 పాయింట్ల లాభంతో 81, 616 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 161 పాయింట్ల లాభంతో 25, 029 వద్ద కొనసాగుతోంది %సెన్సెక్స్‌లో ఒరాకిల్ ఫిన్‌సర్వ్, సయింట్, పెర్సిస్టెంట్, ఎంఫసిస్, టాటా ఎలక్సీ షేర్లు లాభాల్లో ఉన్నాయి . సుప్రీమ్ ఇండస్ట్రీస్, టీవీఎస్ మోటార్స్, హెూరో మోటోకార్ప్, ఎల్ అండ్ టీ ఫైనాన్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 553 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 454 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.14గా ఉంది.

## భారీగా పెరిగిన బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




బంగారం కొనాలనుకునే వారికి షాక్. బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 10న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 10, 300కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 100కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 10, 450కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 01, 260కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 10, 300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 01, 100కి చేరింది (%+శీఞీ‌ఃజాతీఅవెఅఅ ఎఎఎవతీఖ్మెఎ%). వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

## భారత్, చైనాపై 100 శాతం సుంకాలు విధించాలని ఈయూను కోరిన ట్రంప్




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ చైనా విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఓ వైపు భారత్ మిత్ర దేశం అంటూనే 50 శాతం సుంకాలు విధిస్తున్నారు. అంతటితో ఆగకుండా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై 100 శాతం సుంకాలు విధించాలని యూరోపియన్ యూనియన్ ను కోరినట్లు తెలుస్తోంది. ఈ చర్య ద్వారా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని చూస్తున్నారు.వాషింగ్టన్‌లో అమెరికా, ఈయూ అధికారుల సమావేశంలో ట్రంప్ ఈ అభ్యర్థన చేశారని ఫైనాన్షియల్ టైమ్స్ తెలిపింది. ఈయూ ఈ రెండు దేశాలపై సుంకాలు విధిస్తే, అమెరికా కూడా అదే స్థాయిలో సుంకాలు విధించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ విషయంపై వైట్ హౌస్ ఇంకా స్పందించలేదు.ఇప్పటికే అమెరికా, భారత్ నుంచి వచ్చే దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించింది. దీంతో మొత్తం సుంకాలు 50 శాతం వరకు పెరిగాయి. ఈ సుంకాలను అన్యాయం, అసమంజసం అని భారత్ విమర్శించింది. అమెరికా, ఈయూ కూడా రష్యాతో () వాణిజ్యం కొనసాగిస్తుందని భారత్ తెలిపింది. 2024లో ఈయూ-రష్యా వాణిజ్యం 67.5 బిలియన్ యూరోలు (సుమారు 78.1 బిలియన్ డాలర్లు), 2023లో సేవల వాణిజ్యం 17.2 బిలియన్ యూరోలుగా ఉందని యూరోపియన్ కమిషన్ డేటా చెబుతోంది.మాస్కోలో భారత రాయబార కార్యాలయం డేటా ప్రకారం, 2025 మార్చితో ముగిసిన ఏడాదిలో భారత్-రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం 68.7 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది ప్రీ-పాండమిక్ వాణిజ్యం (10.1 బిలియన్ డాలర్లు) కంటే దాదాపు 5.8 రెట్లు ఎక్కువ. రష్యా చమురు ఎగుమతుల్లో అతిపెద్ద కొనుగోలుదారు చైనా. కానీ చైనా 30 శాతం సుంకాలతో తప్పించుకుంది. ఇది వాషింగ్టన్‌తో ఒప్పందం ద్వారా సాధ్యమైంది.ట్రంప్ ఈ ప్రతిపాదన వెనుక ఉద్దేశం, ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యాపై ఆర్థిక ఒత్తిడి పెంచడం. గత నెలలో అలాస్కాలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ సమావేశం జరిగినప్పటికీ, కాల్పుల విరమణకు సంబంధించి పెద్దగా పురోగతి రాలేదు. ఆ సమావేశం తర్వాత, పుతిన్ శాంతి కోసం సమస్యల మూల కారణాలను పరిష్కరించాలని అన్నారు. ట్రంప్ కూడా కొన్ని విషయాలపై ఒప్పందం కుదిరినప్పటికీ, పెద్ద అంశాల్లో పురోగతి సాధించలేదన్నారు.మరోవైపు ట్రంప్ మంగళవారం రాత్రి %ఆ% పోస్ట్‌లో భారత్‌తో వాణిజ్య చర్చలు తిరిగి ప్రారంభమయ్యాయని, వాణిజ్య అడ్డంకులను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. మోదీని చాలా మంచి స్నేహితుడు అని పిలిచిన ఆయన, ఈ చర్చలు విజయవంతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు భారత్, చైనాలకు ఒక సవాలుగా మారాయని చెప్పవచ్చు.

## బంగారం భగ్గు




న్యూఢిల్లీ: పసిడి చుక్కలనంటుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ట్రెండ్‌కు అనుగుణంగా దేశీయంగానూ దీని ధర సరికొత్త శిఖరాలకు దూసుకెళ్లింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర మంగళవారం రూ.5,080 పెరిగి సరికొత్త జీవితకాల రికార్డు స్థాయి రూ.1,12,750కి ఎగబాకింది. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ ప్రకారం.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు గోల్డ్ రేటు రూ.33,800 (దాదాపు 43 శాతం) పెరిగింది. గత ఏడాది డిసెంబరు 31న ఢిల్లీలో 10 గ్రాముల పసిడి రేటు రూ.78,950గా నమోదైంది. వెండిది గోల్డెన్ ట్రెండే.. కిలో రేటు రూ.2,800 పెరుగుదలతో రూ.1,28,800కు చేరింది. ఇంటర్నేషనల్ మార్కెట్లోనూ ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ మరో 16.81 డాలర్లు ఎగబాకి సరికొత్త ఆల్‌టైం రికార్డు స్థాయి 3,659.27 డాలర్లకు పెరిగింది. సిల్వర్ 41.50 డాలర్ల స్థాయిలో ట్రేడైంది. గత నెలలో అమెరికా కార్మిక శాఖ విడుదల చేసిన ఆగస్టు ఉద్యోగ నియామకాల గణాంకాలు బలహీనంగా ఉండటంతో పాటు గతంలో విడుదల చేసిన మే, జూన్ గణాంకాలను సైతం దిగువకు సవరించడంతో వచ్చేవారం ఫెడ్ రేట్లు మరింత తగ్గించవచ్చన్న అంచనాలు ఊపందుకున్నాయి. ఇది బులియన్ ర్యాలీకి ప్రధాన కారణం. తాజా ఉద్యోగ గణాంకాలు అమెరికా ఆర్థిక పరిస్థితిపైనా కొత్త సందేహాలు లేవనెత్తుతున్నాయి. ట్రంప్ టారిఫ్‌లతో అంతర్జాతీయంగా వాణిజ్య అవరోధాలు కూడా పెరిగాయి. దాంతో ఇన్వెస్టర్లు ఆర్థిక అనిశ్చితుల్లో భద్రత కల్పించే బంగారంలోకి తమ పెట్టుబడులను మళ్లిస్తున్నారని బులియన్ విశ్లేషకులు పేర్కొన్నారు.

## ఇకపై నో టెన్షన్..సెప్టెంబర్ 15 నుంచి యూపీఐ చెల్లింపుల్లో భారీ మార్పులు




మన దేశంలో డిజిటల్ పేమెంట్స్‌ని మరింత సులభతరం చేయడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఓ అద్భుతమైన నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 15, 2025 నుంచి యూపీఐ ట్రాన్సాక్షన్ లిమిట్స్‌ని పెంచుతోంది. దీంతో ఇన్సూరెన్స్ ప్రీమియమ్స్, క్యాపిటల్ మార్కెట్స్, క్రెడిట్ కార్డ్ బిల్స్, ట్రావెల్, ప్రభుత్వ సంబంధిత లావాదేవీలు వంటి పెద్ద మొత్తాల పేమెంట్స్ కూడా యూపీఐ ద్వారా ఈజీగా చేసుకోవచ్చు. ఈ కొత్త మార్పులతో యూపీఐ మరింత శక్తివంతమైన పేమెంట్ ఆప్షన్‌గా మారబోతోంది.ఎన్‌పీసీఐ ఈ కొత్త లిమిట్స్‌ని ప్రవేశపెట్టింది. ఇవి వివిధ కేటగిరీలకు వర్తిస్తాయి. ఒక్కో ట్రాన్సాక్షన్‌కి గరిష్టంగా రూ. 5 లక్షలు, రోజుకి గరిష్టంగా రూ. 10 లక్షల వరకు కొన్ని కేటగిరీలలో చెల్లింపులు చేయవచ్చు. ఈ మార్పులు వ్యక్తులు, వ్యాపారులు ఇద్దరికీ పెద్ద పేమెంట్స్‌ని సులభంగా నిర్వహించేలా చేస్తాయి. ఎన్‌పీసీఐ చెప్పినట్టు యూపీఐ ఇప్పుడు అందరి ఫేవరెట్ పేమెంట్ మోడ్‌గా మారింది.కొత్త లిమిట్స్ ఏంటంటే...క్యాపిటల్ మార్కెట్స్ %ఆ% ఇన్వెస్ట్‌మెంట్స్: ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ. 5 లక్షలు, రోజుకి రూ. 10 లక్షలు.ఇన్సూరెన్స్ ప్రీమియమ్స్: ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ. 5 లక్షలు, రోజుకి రూ. 10 లక్షలు.ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ : ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ. 5 లక్షలు, రోజుకి రూ. 10 లక్షలు.ట్రావెల్ పేమెంట్స్: ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ. 5 లక్షలు, రోజుకి రూ. 10 లక్షలు.క్రెడిట్ కార్డ్ పేమెంట్స్: ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ. 5 లక్షలు, రోజుకి రూ. 6 లక్షలు.బిజినెస్/మర్చంట్ పేమెంట్స్: ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ. 5 లక్షలు, రోజువారీ

## జీఎస్టీ మార్పులు మన సొంత నిర్ణయాలు..అమెరికా ప్రభావం లేదు

మన దేశంలో జీఎస్టీ సంస్కరణల గురించి గత కొన్ని రోజులుగా రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సంస్కరణల గురించి కీలక విషయాలను వెల్లడించారు. ఈ సంస్కరణలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల వచ్చినవి కావని, గత 18 నెలలుగా మనం సొంతంగా ప్లాన్ చేసినవని స్పష్టం చేశారు.ఈ సంస్కరణలు మన దేశ అవసరాల కోసం, మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి రూపొందించినవని ఆమె అన్నారు. ఈ సంస్కరణలు గత ఒకటిన్నర సంవత్సరాలుగా సిద్ధం చేసినట్లు చెప్పారు. అంటే, ఈ సంస్కరణలు హఠాత్తుగా, ఏదో అమెరికా సుంకాల ప్రభావంతో వచ్చినవి కాదన్నారు. ఇవి మన సొంత ఆలోచనలు, మన ప్రణాళికల ఫలితమన్నారు.మరోవైపు అమెరికా 50% సుంకాలు విధించినప్పటికీ, దాని ప్రభావం మన ఎగుమతుల్లో అమెరికా మార్కెట్‌పై ఆధారపడిన వాళ్లకే ఎక్కువగా ఉందన్నారు. మేము ఈ సుంకాల వల్ల ప్రభావితమైన పరిశ్రమల నష్టాలను అంచనా వేస్తున్నామని, వాళ్ల నుంచి వస్తున్న సమాచారం ఆధారంగా సపోర్ట్ స్కీమ్‌ల గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుంటున్నారు.దీంతోపాటు అమెరికాతో దౌత్య పరమైన చర్చలు కూడా జరుగుతున్నాయని, ట్రేడ్ నెగోషియేషన్స్ ఇంకా కొనసాగుతున్నాయన్నారు. అదే సమయంలో ఈ సుంకాల వల్ల విదేశీ

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006